ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.03.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ వ్యాప్తంగా రహదారుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేంద్ర రోడ్డు, రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

3. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

4. భారత్‌తో పాటు చైనా, రష్యా ఇతర మిత్ర దేశాల వాణిజ్య నౌకలకు హార్ముజ్ మార్గంలో ప్రయాణించేందుకు అనుమతినిస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ తెలిపారు.

## GADKARI - SADAK SURAKSHA ABHIYAN 2026

న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 'సడక్ సురక్షా అభియాన్ 2026' కార్యక్రమంలో కేంద్ర రోడ్డు, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోడ్డు భద్రతపై కీలక అంశాలను వెల్లడించారు. దేశ వ్యాప్తంగా రహదారుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న

'బ్లాక్ స్పాట్స్'ను గుర్తించి, వాటిని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా నటుడు అమీర్ ఖాన్‌తో సంభాషించిన మంత్రి, రోడ్డు డిజైన్, భద్రతను మెరుగుపరచడం కోసం ఇప్పటి వరకు 40 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. భారత ఆటోమొబైల్ రంగం గత కొన్ని సంవత్సరాలలో గణనీయమైన వృద్ధిని సాధించిందని, ప్రస్తుతం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద పరిశ్రమగా అవతరించిందని గడ్కరీ ప్రకటించారు.

**బైట్ ... నితిన్ గడ్కరీ**

రోడ్డు ప్రమాదాలను అరికట్టే చర్యల్లో భాగంగా వాహనాల్లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను తప్పనిసరి చేశామని, కొత్త రహదారి భద్రత చట్టాలను తీసుకువచ్చామని, లైసెన్సుల డిజిటలైజేషన్, 200 డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.

NSD

**PREZ-VP-PM-RAM NAVAMI**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భగవాన్ శ్రీరాముని మహోన్నత జీవిత ప్రయాణం సత్యం, న్యాయం, ధర్మ మార్గంలో నడవడానికి మనకు దిశానిర్దేశం చేస్తుందని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.

ఓర్పు, త్యాగం, న్యాయం పట్ల భక్తికి శ్రీరాముడు చిహ్నమని ఉపరాష్ట్రపతి కొనియాడారు. శ్రీరాముని అనుగ్రహంతో అధర్మంపై ధర్మం విజయం సాధించాలని, సమాజం నుండి అన్యాయం, అహంకారం, అశాంతి తొలగిపోయి దేశం నిరంతరం పురోగమించాలని ఆకాంక్షించారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... శ్రీరాముని ఆదర్శాలు కేవలం భారతీయులకే కాక ప్రపంచ మానవాళికే దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

రాముని దయతో అందరికీ సంక్షేమం చేకూరాలని, వికసిత భారత్ స్వయం సమృద్ధ భారత్ లక్ష్యాలు నెరవేరాలని ప్రధానమంత్రి కోరుకున్నారు.

సత్యం, ధర్మం, కర్తవ్య మార్గంలో నడవడానికి శ్రీరాముని జీవితం ఒక వెలకట్టలేని స్ఫూర్తి అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. త్యాగం, మాట తప్పని నైజం, పరాక్రమం , ధర్మబద్ధమైన జీవితం వంటి శ్రీరాముని ఆదర్శాలు భారతీయులకు  మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఇల్లు సుఖశాంతులు, శ్రేయస్సుతో విరాజిల్లాలని ఓం బిర్లా ఆకాంక్షించారు.

NSD

**శోభాయాత్ర - ట్రాఫిక్ ఆంక్షలు**

శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా రేపు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తెలంగాణ, హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరుగుతుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు జరిగే శోభాయాత్ర లో మల్లేపల్లి, నాంపల్లి, మంగళ్ హాట్, బేగంబజార్, అఫ్జల్ గంజ్, అబిడ్స్, కోఠి, చాదర్ ఘాట్, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పోలీసులు తెలిపారు.

డెస్క్

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 132వ సంచిక.

కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

NSD

**IRAN-INDIA-HORMUZ**

భారత్‌తో పాటు చైనా, రష్యా, ఇతర మిత్రదేశాల వాణిజ్య నౌకలకు హోర్ముజ్ మార్గం ద్వారా ప్రయాణించేందుకు అనుమతినిస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే చమురు, ఎల్ఎన్‌జీ లో సుమారు 20 శాతం ఈ మార్గం గుండానే వెళ్తుంది. ఈ జలమార్గాన్ని తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. తమ శత్రువులకు, వారి మిత్రదేశాలకు చెందిన నౌకలను ఈ మార్గం గుండా వెళ్లేందుకు అనుమతించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే మిత్రులకు మాత్రం ఈ మార్గం తెరిచే ఉంటుందని వివరించారు. హోర్ముజ్ ద్వారా ఇంధన సరఫరాకు ఎలాంటి అడ్డంకులు కలగకుండా చూడటానికి గత కొన్ని వారాలుగా భారత్ దౌత్య ప్రయత్నాలు చేస్తోందని అధికారులు తెలిపారు. భారతదేశ ఇంధన దిగుమతికి పశ్చిమాసియా ఒక ప్రధాన వనరుగా ఉన్న సంగతి తెలిసిందే.

NSD

**GOVT – LPG**

దేశంలో పెట్రోలియం, ఎల్‌పిజి సరఫరా పరిస్థితి పూర్తి సురక్షితంగా, నియంత్రణలో ఉందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రిటైల్ అవుట్‌లెట్లలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, పెట్రోల్, డీజిల్ లేదా ఎల్‌పిజి కొరత ఎక్కడా లేదని ప్రభుత్వం తెలిపింది. ప్రజలను భయాందోళనకు గురిచేయడానికి కావాలని చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రిత్వ శాఖ కోరింది. ప్రస్తుతం భారత్ ప్రపంచ

వ్యాప్తంగా 41 దేశాల నుండి ముడి చమురును పొందుతోందని, దేశంలో మొత్తం 74 రోజుల రిజర్వ్ సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం సుమారు 60 రోజులకు సరిపడా అసలు స్టాక్ అందుబాటులో ఉందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి రాష్ట్రాలతో సంప్రదించి కమర్షియల్ సిలిండర్ల కేటాయింపును 50 శాతానికి పెంచారు. దేశీయ ఉత్పత్తితో పాటు, అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా వంటి దేశాల నుండి 800 వేల మెట్రిక్ టన్నుల ఎల్‌పిజి కార్గోలు ఇప్పటికే భారత్‌లోని 22 దిగుమతి టెర్మినల్స్ కు వస్తున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది.

NSD

**స్టీఫెన్ రవీంద్ర**

తెలంగాణలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కు కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ఈరోజు ఆయన ఆకాశవాణితో ప్రత్యేకంగా మాట్లాడుతూ... పుకార్లు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల క్రితం జనం ఎక్కువగా పెట్రోల్ బంకుల వద్ద క్యూలు కట్టారని, ఇప్పుడు పరిస్థితి సాధారణ స్థితిలో ఉందని స్టీఫెన్ రవీంద్ర అన్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు, టాస్క్ ఫోర్స్ టీమ్ లు, పోలీసులు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. పెట్రోల్, గ్యాస్ సరఫరాలో సమస్యలు, అక్రమాలకు సంబంధించి ప్రజలు.. పౌరసరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు కాల్ చేసి చెప్పాలని సూచించారు.

**బైట్ - స్టీఫెన్ రవీంద్ర**

కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నామని, కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

జీఎస్

**JITENDRA SINGH - MINERAL**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 'నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' గవర్నింగ్ బాడీ సమావేశంలో కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

పాల్గొన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి మన దేశం వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణను వేగవంతం చేస్తోందని, స్టార్టప్‌ల భాగస్వామ్యంతో మైనింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో కలిసి ఆయన ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లిథియం వంటి కీలక ఖనిజాల అన్వేషణ వేగం అంతర్జాతీయ డిమాండ్, దేశ వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా ఉండాలని డాక్టర్ సింగ్ చెప్పారు. మైనింగ్ సాంకేతికతలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లు, ప్రైవేట్ సంస్థలకు అనువైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని, దీనికోసం వేగవంతమైన అనుమతులు, ప్రోత్సాహకాలు అందించాలని జితేంద్ర సింగ్ సూచించారు.

NSD

**IMD**

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, హిమాలయ పరిసర పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది.  బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు వడగళ్ల వాన పడే అవకాశం ఉందని ఆ శాఖ అంచనా వేసింది. వచ్చే రెండు రోజుల పాటు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, కేరళ, మాహే, కొంకణ్, గోవా రాష్ట్రాల్లో రేపటి వరకు ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం కొనసాగుతుందని తెలిపింది.

NSD

**GAURAV EP I 26.03.26**
**GADKARI - SADAK SURAKSHA ABHIYAN 2026**

Union Minister for Road Transport and Highways Nitin Gadkari today said that the government has undertaken extensive measures to improve road safety by identifying and rectifying accident-prone black spots across the country. Interacting with actor Aamir Khan at the Sadak Suraksha Abhiyan 2026 in New Delhi, the Minister said over 40 thousand crore rupees has been spent on improving road design and safety, adding that

out of around 350 identified black spots, nearly 280 have already been rectified. Mr Gadkari said the country's automobile industry has witnessed significant growth in recent years and has emerged as the third-largest globally. He said the government is working with a vision to take India to the top position in the sector over the next five years, supported by policy reforms and infrastructure development.

**(BYTE - NITIN GADKARI –)**

Highlighting measures to curb road accidents, the Minister said the government has mandated six airbags in vehicles, introduced key road safety legislation, digitalised the licensing system and established over 200 driving training centres. He added that efforts are also being made to promote employment and Original Equipment Manufacturers facilities in aspirational districts will be established to generate opportunities for youth.

**<><>AMAN/ROHAN/1559 HRS**

**SHUKLA DP-I 26.03.2026**

**PREZ-VP-PM-RAM NAVAMI**

President Droupadi Murmu, Vice-President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended greetings to citizens on the occasion of Ram Navami. In a message, the President said that the epic life journey of Bhagwan Shri Ram guides us to follow the path of truth, justice and virtue for a meaningful life. The President added that the life of Bhagwan Shri Ram motivates us to discharge our duties towards society. President Murmu also urged the citizens to imbibe the teachings of the great saga of Bhagwan Shri Ram and take a pledge to serve the nation with thoughts, words and deeds.

The Vice-President defined Lord Ram as the symbol of patience, sacrifice, and devotion to justice, who stands as the supreme ideal of justice, truth, and unwavering propriety for all humanity. Mr Radhakrishnan said that the Ram's ideals will continue to inspire countrymen to march forward on the path of social harmony, ethical conduct, and public service for ages to come. The Vice-President wished that the grace of Lord Ram will ensure the victory of righteousness over unrighteousness, the complete eradication of injustice, arrogance, and unrest from society, the creation of a better society, and the continuous progress of our nation on the path of advancement

Sharing a video on his social media, the Prime Minister said that the life of Maryada Purushottam, filled with sacrifice, austerity, and restraint is

an inspiration to confront every situation with full strength. Mr Modi said that the ideals of Lord Ram will continue to guide not only the people of India but all of humanity for eternity. The Prime Minister wished that by the grace of Lord Ram, the welfare of all may be ensured, paving the way for the fulfillment of the nation's resolve for a developed and self-reliant India.

**<><>DIPENDRA/RISHU/1225**

**SHUKLA EP-1 26.03.2026**
**AMIT SHAH - RAMNAVAMI**

Union Home Minister Amit Shah today extended his wishes on the occasion of Ram Navami. In a social media post, Mr Shah said that the life of Maryada Purushottam Ram is an invaluable inspiration for walking the path of truth, righteousness, and duty.

**<><>NITIKA/1501 HRS**

**SHUKLA DP-1 26.03.2026**
**OM BIRLA - RAM NAVAMI**

Lok Sabha Speaker Om Birla has extended greetings to citizens on the occasion of Ram Navami. In a social media post, he said that Lord Shri Ram has bestowed upon humanity such radiant ideals of sacrifice, commitment to his word, harmony, valor, and a life rooted in dharma, which have served as guiding lights for the Indian consciousness across ages. Mr Birla added that Lord Rama's divine character is the living embodiment of good governance, public welfare, a just order, and the grand concept of Ram Rajya, which still regard today as the ideal for nation-building. The Lok Sabha Speaker highlighted that the Lord Ram's grace remains ever upon all citizens, every home and courtyard be filled with happiness, peace, prosperity, and joy, and through his divine blessings, the nation continually scales new heights of progress, pride, and cultural splendor.

**AMAN/NITIKA/1253**

**SHUKLA DP-II 26.03.2026**
**IRAN-INDIA-HORMUZ**

Iranian Foreign Minister Seyed Abbas Araghchi has said that Iran allowed India and a number of other friendly nations including China and

Russia to use the Strait of Hormuz for commercial shipping. Global oil and gas prices have surged after Iran blocked the Strait of Hormuz, a narrow shipping lane between the Persian Gulf and the Gulf of Oman, that handles roughly 20 per cent of global oil and LNG (Liquefied Natural Gas). There have been growing global concerns over disruptions in commercial shipping through the Strait of Hormuz, with US President Donald Trump warning Iran of severe consequences if it does not fully reopen the waterway. The Iranian foreign minister made it clear that ships linked to Iran's adversaries will not be allowed to transit through the strategic waterway. He added that the region is a war zone, and there is no reason to allow the ships of our enemies and their allies to pass through, But it remains open to others. In the last couple of weeks, India has made diplomatic efforts focused on ending the conflict in West Asia as soon as possible and ensuring the unimpeded flow of energy through the Strait of Hormuz. Also, West Asia has been a major source of India's energy procurement.

**GAURAV EP-I 26.03.2026**

**GOVT - LPG**

The Ministry of Petroleum and Natural Gas has reiterated that India's petroleum and LPG supply situation is fully secure and under control. It said, all retail fuel outlets have enough supplies and there is no shortage of petrol, diesel, or LPG anywhere in the country. The Ministry has called upon citizens not to be misled by a deliberately mischievous, coordinated campaign of misinformation that is being carried out to spread unjustified panic. India is today receiving more crude oil from its 41-plus suppliers across the world. The Ministry said, every Indian refinery is running at over 100 per cent utilisation. India has 74 days of total reserve capacity and actual stock cover is around 60 days right now.

The Ministry has also said that there is no shortage of LPG across the country. The domestic refinery production has been ramped up by 40 per cent, bringing daily LPG output to 50 Thousand Metric Tonnes, which is more than 60 per cent of country's requirement. It said, approximately one full month of supply is firmly arranged, with additional procurement being finalised continuously. Oil companies are successfully delivering over 50 lakh cylinders every day. The Ministry said, the Cylinder demand had gone up to 89 lakh cylinders due to panic ordering by consumers and has now come down to 50 lakh cylinders again. The Commercial cylinder allocations have been raised to 50 per cent in consultation with state governments to

avoid hoarding or black marketing. The Ministry informed that over and above domestic production, 800 Thousand Metric Tonnes of assured inbound LPG cargoes are already secured and en route from the United States, Russia, Australia, and other countries, arriving across India's 22 LPG import terminals.

**<><>DIPENDRA/1534**

**GAURAV EP-I 26.03.2026**

**JITENDRA SINGH - MINERAL**

Union Minister of Science and Technology Dr Jitendra Singh has said India is scaling up exploration of critical minerals, fostering a startup-driven mining ecosystem and building strong domestic value chains to reduce import dependence. Addressing the Governing Body meeting of the National Mineral Exploration and Development Trust in New Delhi, the Minister outlined key priorities to accelerate exploration, strengthen domestic capacity and expand participation in the critical minerals sector. The meeting was co-chaired by Union Minister of Coal and Mines G. Kishan Reddy. Dr Singh stressed that the pace of exploration, particularly for lithium and other critical minerals, must align with global demand and India's strategic needs. He highlighted ongoing work in regions such as Rajasthan, Jammu and Kashmir and called for expanding indigenous exploration efforts. He underscored the need to create a conducive environment for startups and private players, suggesting institutional support, incentives and faster approvals to boost innovation in mining technologies. The Minister said reducing import dependence requires end-to-end domestic supply chains, including processing and value addition. He also called for resolving delays related to clearances and enhancing local community engagement for smoother project implementation.

**<><>DIPENDRA/NITIKA/1616 HRS**

**SHUKLA DP-1 26.03.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Sub Himalayan West Bengal and Sikkim until tomorrow. The weather agency has predicted thunderstorms and hailstorms over Bihar, Sub Himalayan West Bengal and Sikkim. Thunderstorms and lightning are also expected over Delhi, Punjab,

Haryana, Chandigarh, East Uttar Pradesh, Chhattisgarh, Odisha, Telangana, Uttarakhand and Vidarbha for the next two days. Similar conditions will prevail over Andhra Pradesh, Interior Karnataka, Jharkhand, Coastal Karnataka, Kerala, Mahe and West Uttar Pradesh. Meanwhile, Kerala, Mahe, Konkan and Goa will experience hot and humid conditions till tomorrow.